


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 30 ఏప్రిల్ 2025 | 5 పేజీలు




## దేశంలో రోల్ మోడల్‌గా
# భూ భారతి చట్టం నిలుస్తుంది

### - రైతుల సమస్యలు నిరంతరం పరిష్కరించేందుకే భూభారతి చట్టం
### - రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**సూర్యలింగంపేట్**

రైతుల సమస్యలను నిరంతరం పరిష్కరించేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళ వారం లింగంపేట్ మండలంలోని షెట్పల్లి గ్రామంలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో రోల్ మోడల్ ఉండేందుకు భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలోని 18 రాష్ట్రాలకు అధికారులను పంపించి అక్కడ అమలయ్యే రెవిన్యూ అంశాలను పరిగణలోకి తీసుకుని భూ భారతి చట్టాన్ని 9 నెలల మేథోమధనం చేసి మేధావుల సూచనలు, సలహాలతో అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం జరిగింద‌న్నారు. ఈ చట్టం అమలైతే తమ మెడకు ఎక్కడ చుట్టుకుంటుందోనని నాటి ప్రబుద్దులు బిల్లు పాస్ కాకుండా చూసారన్నారు. నాటి చట్టానికి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఏమి లేవని, (మిగతా 2లో)





## డంపింగ్ యార్డ్‌ను
# పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలో డంపింగ్ యార్డ్‌ను శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లో అగ్ని ప్రమాదం, వేయింగ్ మిషన్ తూకంలో తేడాలు ఉన్నాయని పత్రికలలో కథనాలు రావడంతో డంపింగ్ యార్డ్‌ను సందర్శించి చెత్త బయో మైనింగ్ వివరాలను కమిషనర్ వెంకట్ నారాయణను, ఇంజనీరింగ్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెత్తను కంపోస్టుగా తయారు చేసే యంత్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజు డంపింగ్ యార్డ్‌కు వచ్చే చెత్తను, దానిని కంపోస్ట్‌గా మార్చడానికి అవరమైన విధానాన్ని అధి కారులను అడిగి తెలుసుకున్నారు. చెత్తను బయో మైనింగ్ పద్ధతి జరిగే విధానంపై అధికారులు సరైన వివరణను ఇవ్వలేకపోయారు. మున్సిపాలిటీ నుండి చెత్తను సేకరించిన విధానం నుండి బయో మైనింగ్ వరకు పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బయో డంపింగ్ యార్డ్‌లో ఉన్న వెయింగ్ మిషన్ తూకంలో అవకత వకలు ఉన్నాయని మిషన్‌ను సీజ్ విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగా సంబంధిత తూనికలు, కొలతలు శాఖ (మిగతా 2లో)



## భూ వివాదాల పరిష్కారానికి
# ‘భూ భారతి’ దోహదం

### - అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
### - పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య బోధన్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి’ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడు తుందని శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఆడిటోరియం హాల్‌లో భూభారతి నూతన చట్టంపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని, భూభారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రధానంగా ఏళ్ల (మిగతా 2లో)

## మోపాల్ పోలీస్ స్టేషన్
# తనఖీ చేసిన పోలీస్ కమిషనర్

**సూర్య- మోపాల్,**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పీ సాయిచైతన్య సోమవారం రాత్రి మోపాల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిష నర్ పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పోలీస్ స్టేషన్ పని తీరును పరశీలించారు. రిసిప్షన్ సెంటర్ పనితీరును, కంప్యూటర్ సిబ్బంది పని తీరును, క్షుణంగా అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమా దాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానం గాఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. గంజ ాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జరిచేయడం జరిగిందని, ఎవరైనా గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు.దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటుచేయడం, ప్రజలు మోసపోకుండా అప్రమత్తం (మిగతా 2లో)






## ధరణి అవుట్
# భూ భారతి ఇన్

### - మీసేవ కేంద్రాల్లో భూ భారతి సమస్యలపైన దరఖాస్తు చేసుకోవచ్చు
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుం దని, భూ భారతి చట్టంపై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా మంగళవారం డోంగ్లీ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో , మద్నూర్ రైతువేదికలో నిర్వహించిన అవగాహన (మిగతా 2లో)

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

## - జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి /బీబీపేట్,** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం రైతులకీ చుట్టమని,పేదల పాలిట గొప్ప వరమని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగితే సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే రైతులు సివిల్ కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో సాదా బైనామతో కొనుగోలు చేసి పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి భూముల సమస్యలు కూడా తీరనున్నాయన్నారు.భూ భారతి చట్టం రైతుల చుట్టమని,భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టమని ఆయన అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ సంఖ్య కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు.ఏవైనా భూ సమస్యలు ఏర్పడితే కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ ప్రవేశ పెట్టారని ఎమ్మార్వో,ఆర్డీవో,జేసీ,కలెక్టర్ కు అప్పీలు చేసుకొని సమస్య పరిష్కరించుకోవచ్చున్నారు.ప్రతి



గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోనే అందుతాయన్నారు.ఈ నూతన చట్టం పై రైతులకు,ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం ప్రజాపాలనకు నిదర్శనమన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు,ప్రజలకు అన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు జిల్లా రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# వంటావార్పుతో పార్ట్ టైం లెక్చరర్ల నిరసన

## - ఉద్యోగ భద్రత కల్పించాలి -మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి.** ఉద్యోగ భద్రత కోరుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ పార్ట్ టైమ్ లెక్చరర్లు మంగళవారం వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. 9 వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా పార్ట్టైమ్ లెక్చరర్లు అందరూ కలిసి వంట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అలసత్వం వహించడం వల్లే తాము రోడ్డుపై వంట చేసుకొని తినే పరిస్థితికి కారణమైందని



వారు ఆరోపించారు. ఇకనైనా తమ ఆకలి ఆర్తనాధాల ను విని వెంటనే తమకు తగిన న్యాయం చేయా లని అన్నారు. జిఓ నెం.21ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి జారీ చేసిన జీవో నెం. 21 లో తమకు వెయిటేజీ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తక్కువ వేతనాలతో, ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా తాము గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నామని తెలిపారు. ఇకనైనా తమ సర్వీసులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా మినిమం టైం స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం క్యాంపస్ లోని టీచింగ్, నాన్ టీచింగ్ వారు కలిసి భోజనాలు చేసి పార్ట్ టైం లెక్చరర్లకు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

## వెనకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**సూర్య- బాన్సువాడ.**

గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వెనుకబడ్డ విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు బోధిస్తు న్నారు అధ్యాపకులు. ఇటీవల వెల్లడించిన ఇంటర్మీడియట్



పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు గత రెండు రోజుల నుండి ప్రత్యేక తరగతులు ప్రారం భించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం వెల్లడించారు. వచ్చే నెల 22వ తేదీ నుండి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థుల కోసం అన్ని సబ్జెక్టుల లెక్చరర్లు కళాశాలకు వచ్చి ఫెయిల్ అయిన సబ్జెక్టులను బోధిస్తు న్నారు. విద్యార్థులకు ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలు అందిస్తున్నారు. ఒకరోజు కళాశాలలో మరో రోజు ఆన్లైన్ లో సైతం శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కాలేజీకి రాని విద్యార్థులు ఆన్లైన్లో తరగతులకు హాజరుకావాలని సూచించారు. ఎంతమంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారో జాబితా తయారుచేసి ఆయా సబ్జెక్టుల లెక్చరర్లు దాని ఆధారంగా ప్రత్యేక తరగతులు బోధిస్తున్నారు. ప్రతిరోజు తరగతులకు హాజరై అధ్యాపకులు చెప్పిన విధంగా చదువుకుంటే విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. తల్లిదండ్రుల సైతం తమ పిల్లలను స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్, అధ్యాపకులు సూచించారు.

## స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్

**సూర్య- నవీపేట్**



జమ్ము కాశ్మీర్ పహల్గావ్ ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయి అమరులైనటువంటి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఉగ్ర దాడికి నిరసనగా మంగళవారం మండలంలో గల జన్నేపల్లి గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించారు. ఈ బంద్ లో రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొనడంతో వ్యాపారులు దుకాణ సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేసి పాకిస్తాన్ కు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వీధులలో తిరుగుతూ నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఉపసర్పంచ్ రాజు మాట్లాడుతూ. జమ్ము కాశ్మీర్ పహాల్గావ్ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన 27 మంది అమరులను స్మరిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరేలా గ్రామస్తులందరం కలిసి స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించామని. ఉగ్ర దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుందని. ఈ దాడిని సిగ్గుమాలిన చర్యగా సమాజం చూస్తుందన్నారు. పాకిస్తాన్ అసమర్ధ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ట అని, ప్రశాంతంగా ఉన్న జమ్ము కాశ్మీర్లో పాకిస్తాన్ నిప్పులు పోస్తుందని మండిపడ్డారు. భారత్ ను దెబ్బతీయాలని చూస్తే పాకిస్తాన్ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రమణ రావు, బిజెపి మండల అధ్యక్షులు ద్యాగ సరిన్, వీరేందర్ రావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పిట్లం ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్

**సూర్య నిజాంసాగర్**



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంగళ వారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆరుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు త్వరగా వస్తున్నాయని వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమ న్నారు కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య సార్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, రామాగౌడ్, గాండ్ల రమేష్, అనీస్, రాము రాథోడ్, లంబాడి కిషన్, బుడిమి శ్రీనివాస్, బ్రహ్మం, చాంద్ పాషా షాదుల్, రమేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడ్డ దొంగ

**సూర్య రాజంపేట**

రాజంపేట పోలీస్ స్టేషన్ నందు నిధులు నిర్వహిస్తున్న ఎన్ ప్రేమ్ సింగ్, మహమ్మద్ అజీమ్ సోమవారం విధులు నిర్వహిస్తున్న సమయంలో మంగళవారం తెల్లవారు జామున అనుమానాస్పదంగా బైక్





పై వెళ్తున్న ఒక వ్యక్తిని గమనించి అతడిని ఆపి ఆరా తీసి వాహన తనిఖీ చేయగా అతడు చేసినటువంటి దొంగ సొమ్ము. వస్తువులు కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారణ చేయగా బిక్నూర్. కామారెడ్డి పట్టణం లలో చేసినటువంటి దొంగతనాలు గురించి కేసు నమోదు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు పంపినట్లు ఎస్సై పుష్పరాజు తెలిపారు అదేవిధంగా విధులు సక్రమంగా నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండి దొంగతనం చేసిన వ్యక్తిని తనిఖీలలో పట్టుకున్న కానిస్టేబుల్ లను ఎస్ఐ పుష్పరాజ్ అభినందించారు.

## 22 ప్యాకేజీకి నిధులు కేటాయించండి సారు లేకుంటే రైతుల బతుకులు ఆగమాగం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి కామారెడ్డి నియోజకవర్గాలకు సాగునీరు అందించే ప్రాణహిత చేవెళ్ల 22వ ప్యాకేజీకి నిధులు కేటాయించాలని



ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే రైతుల బతుకులు ఆగమాగం అవుతాయి అని హెచ్చరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి నీటిపారుదల రంగంపై సమీక్ష నిర్వహిస్తున్నందున 22వ ప్యాకేజీ పూర్తి చేసి మెట్ట ప్రాంతమైన ఎల్లారెడ్డి కామారెడ్డి నియోజకవర్గం సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు.22 ప్యాకేజ్ లో భాగంగా బొంపల్లి చెరువు పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల బీసీ నాయకుడు కళాలి సాయ గౌడ్ చాకలి లింగం,సంకిలింగం తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన :డిపిఎం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని ఆరేపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా డిపిఎం రమేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ వడ్లలో తడిపోతు శాతం 15లోపు ఉండాలన్నారు. వడ్లు ఉత్తమ నాణ్యతలో ఉంటే, కమిటీ సభ్యులు వెంటనే వాటిని కంట కాగానే లారీలో లోడు చేసి తరలించాలని సూచించారు. రైతుల రిజిస్టర్ను సీరియల్ నంబర్ ప్రకారం పక్కాగా నిర్వహించాలని స్పష్టంగా చెప్పారు. వడ్ల కొనుగోలులో పారదర్శకత ఉండాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులుకు తెలిపారు.



# సిబ్బంది చేష్టలతో మసకబారుతున్న సిద్ధిరామేశ్వరాలయం

**- హుండీ లెక్కింపు సందర్భంగా సిబ్బంది చేతివాటం - డబ్బులను కాజేసిన ఎలక్ట్రిషన్ బాల్యాల నారాయణ**

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయం సిబ్బంది నిర్వాకం వల్ల మసకబారుతుంది. సంవత్సరానికి 50 లక్షల నుండి కోటి వరకు ఆదాయం వచ్చే ఆలయాలలో ఒకటైన సిద్ధిరామేశ్వరాలయంలో ఆలయ ఉద్యోగులు చేస్తున్న నిర్వాకం వల్ల ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య నానాటికీ తగ్గిపోతుంది. ఆలయంలో ఉన్న ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో భక్తులు మండిపడుతున్నారు. గతంలో ఆలయంలో కోతుల నివారణ కోసం ఆలయ నిధులతో కొండ ముచ్చులను తీసుకువస్తే ఆలయ ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న బాల్యాల లక్ష్మీనారాయణ నిర్లక్ష్యం కారణంగా కొండముచ్చు విద్యుత్ షాక్ తో మృతి చెందింది. అలాగే మరో ఉద్యోగి సత్యనారాయణ ఆలయ టోకెన్ల విషయంలో చేతివాటం ప్రదర్శించడంతో అతడిని విధుల నుండి తొలగించారు. కాగా ఈనెల 22వ తేదీన దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయ రామారావు సమక్షంలో ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టగా, ఎలక్ట్రిషన్ బల్యాల లక్ష్మీనారాయణ చేతివాటం ప్రదర్శించి సీసీ కెమెరాలకు చిక్కకుండా భక్తులు సమర్పించిన పెద్ద మొత్తాన్ని తస్కరించాడు. దీంతో గమనించిన ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి అతని వద్ద నుండి లాక్కునే ప్రయత్నం చేయగా, మరొక్కసారి ఇలాంటి పనులు చేయను ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకు అని ప్రాధేయపడి తస్కరించిన డబ్బులను లెక్కింపు చోట పెట్టాడు. ఈ విషయాన్ని అందే మహేందర్ రెడ్డి ఆలయ కార్యనిర్వాహణాధికారి పద్మ శ్రీధర్ కు చెప్పడంతో విషయం బయటకు వచ్చింది. దీంతో ఆలయ ఎలక్ట్రిషన్ మల్యాల లక్ష్మీనారాయణకు ఈవో పద్మ శ్రీధర్ మెమో జారీ చేశారు. డబ్బులు కాజేసిన విషయంపై వివరణ ఇవ్వాలని మెమోలో లేనిచో చట్టరీత్యా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. కాగా స్వామివారికి సమర్పించిన డబ్బులను మాత్రమే అధికారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి లెక్కబెడుతారు. బంగారం, వెండి మాత్రం ఇప్పటివరకు లెక్కపెట్టకపోవడంతో దీనిపై ఈవోను వివరణ కోరగా త్వరలో దేవాదాయ ధర్మాదాయ శాఖ



ఆధ్వర్యంలో స్వామివారికి భక్తులు సమర్పించిన బంగారాన్ని, వెండిని గోల్డ్ అప్రోజర్ తో లెక్కింపు చేపడతామని చెప్పారు. ఆలయంలో జరుగుతున్న వరుస ఘటనల వల్ల ఆలయ ప్రతిష్ట దెబ్బతిని ఆలయానికి భక్తుల తాకిడి కరువైంది. సిద్ధి రామేశ్వర ఆలయ దారిలో ఉన్న ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య, ఆదాయం కూడా సిద్ధి రామేశ్వర ఆలయానికి రాకపోవడానికి కారణం ఆలయంలో పాతుకు పోయిన సిబ్బంది నిర్లక్ష్యం వల్లే అని భక్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా భక్తులు సమర్పించిన డబ్బులను దొంగిలించిన వ్యక్తిని సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఆలయానికి పూర్వ వైభవం రావాలంటే ఆలయ ఈవో తో పాటు సిబ్బందిని మార్చాలని, ఆలయం పై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని , లేనిచో సిద్ధిరామేశ్వర్ ఆలయ ప్రతిష్ట మరింత దిగజారే పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# మహనీయుల జయంతిని విజయవంతం చేయాలి

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలో బుధవారం నిర్వహిస్తున్న మహనీయుల జయంతి కార్యక్రమాల్ని బోధన్ డివిజన్లోని ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకులు పరిమి కోటేశ్వరరావు, బోధన్ కన్వీనర్ నీరడి ఈశ్వర్‌లు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఏప్రిల్ నెలలో మహనీయులు పుట్టినరోజులు ఉన్నందున 30వ తేదీన



మహనీయుల జయంతులు ఘనంగా నిర్వహిస్తామని ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ప్రముఖులు జేబీ రాజుతో పాటు పలువురు ముఖ్యవక్తులు పాల్గొనను న్నారని తెలిపారు. బోధన్ పట్టణంలోని రాఘవులు రైస్ మిల్ ప్రాంతం నుండి భారీ ఊరేగింపుతో అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి బహిరంగ సభలో ప్రజలు పాల్గొంటారని అన్నారు. అనంతరం మహారాష్ట్ర బృందంచే నిర్వహించనున్న అమ్మ.. సామ్మే.. కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమం సాయంత్రం నుండి వేకువజాము 6 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నీరడీ రవికుమార్, సింగడే పాండు, కొంద్ర వెంకటి దేవేందర్ కారం స్వామి, సురేందర్, రాహుల్, తదితరులు ఉన్నారు.

## తిరుమల సుప్రభాత సేవలో మాజీ ఎంపిటిసి

**సూర్య- బాన్సువాడ**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలతిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామినీ సుప్రభాత సేవలో బాన్సువాడ మండలం బోర్ల మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్దపట్లోల శ్రావణి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం 2:45: నిమిషాలకు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి యొక్క సుప్రభాత సేవలో వారి పెళ్లిరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు.పది సంవత్సరాలుగా పెళ్లిరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి యొక్క సేవలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానమన్నారు. వారి కుమారుని ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ప్రార్థనలు చేశారు. స్వామి సుప్రభాత సేవదర్శ నం ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచిందని శ్రీవారిఆలయం యొక్క ధ్వజస్తంభ దర్శనం మహా అద్భుతం అని ఎంపిటిసి దంపతుల పేర్కొన్నారు. పాడిపంటలు సుభిక్షంగా ఉండాలనిస్వామి వారిని ప్రార్థించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్లోలదేవేందర్ రెడ్డి పట్లోళ్ల నిశాంత్ రెడ్డి బి.ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు .

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మంగళవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ క్రిష్ణ రెడ్డీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శపథం రెడ్డి,పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగే హన్మాండ్లు,ఏఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుడాడి రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి గ్రామ గుడాడి రెడ్డి సంఘ నూతన కార్యవర్గాన్ని మంగళవారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుని గా చిట్టడి ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సాయిరెడ్డి, కోశాధికారి కుంట అమృత రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా చిట్టడి మధుమోహన్ రెడ్డి, కుంట భాను తేజరెడ్డి, సురేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భ ంగా నూతన సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, సంఘ సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నూతన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించారు

## ఇందిరమ్మ ఇండ్ల రీ వెరిఫికేషన్

**సూర్య,భీమ్‌గల్**



ఇందిరమ్మ కమిటీ ద్వారా సిపారసు చేసిన ఇందిరమ్మ ఇండ్ల రీ వెరిఫికేషన్ ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో చేశారు. భీంగల్ మండలం పల్లికొండ గ్రామంలో 249 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. దరఖాస్తు దారుల్లో నుండి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ ద్వారా 24 మంది అర్హులుగా కమిటీ సిపారసు చేయడం జరిగింది. ఇందిరమ్మ కమిటీ సిపారసు చేసిన 24 మందిలో నిజమైన అర్హత ఎంతమంది కి ఉంది అని అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలన జరిపారు. క్షేత్ర స్థాయిలో అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వానికి అధికారులు నివేదిక అందజేయడం జరుగుతుంది. ఈ క్షేత్ర స్థాయి రీ వెరిఫికేషన్ లో స్థానిక సెక్రటరీ రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు. ప్రభుత్వ పథకాల్లో నిజమైన అర్హులను గుర్తించడానికి రీ సర్వే చేయడం జరుగుతుందని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## వడదెబ్బ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య,భీమ్‌గల్**



వేసవిలో మున్సిపల్ సిబ్బంది వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ అజయ్ పవర్ సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది కి వైద్యపరీక్షలు నిర్వహించారు. శానిటేషన్ సిబ్బంది పని చేసేది ఎండలో కాబట్టి వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఓఆర్ఎస్ పొడిని నీటిలో కలుపుకుని సేవించాలని సూచించారు. సిబ్బంది కి వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్యం గురించి పలు సూచనలు చేశారు. బీపీ, షుగర్ పరీక్షలు జరిపారు. అవసరం ఉన్న వ్యక్తులకు మందులను అందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్యాంపు నిర్వహించి సిబ్బంది తో పాటు అధికారులకు వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

**- మున్సిపల్ కమిషనర్**

**సూర్య,భీమ్‌గల్**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ఇందిరమ్మ ఇండ్లు నిజమైన అర్హులకే ఇవ్వడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ గోపు గంగా ధర్ అన్నారు. పథకంలో ఇంది రమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో నుండి 330 మందిని అర్హులుగా గుర్తించడం జరిగింది. గుర్తించిన వారి వివరాలను జాబితా ప్రకారం క్షేత్ర స్థాయికి వెళ్లి గెజిటెడ్ అధికారులు పరిశీలన జరిపారు. పట్టణంలోని వివిధ వార్డుల వారిగా వెరిఫికేషన్ జరిపారు. వెరిఫికేషన్ ద్వారా అసలైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. మొత్తం 330 మంది జాబితా ను వార్డ్ ల వారిగా గెజిటెడ్ అధికారులు పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు.

## 1న ఇసుక వేలం

**-తహసీల్దార్**

**సూర్య,భీమ్‌గల్**



మండలంలోని బెజ్జోరా గ్రామంలో అనుమతి లేకుండా నిలువ చేసిన ఇసుక డంప్ ను అధికారులు పట్టుకున్న సంగతి తెలిసిందే. రెవిన్యూ అధికారులు పట్టుకుని సీజ్ చేసిన 25 ట్రిప్పుల ఇసుకకు మే 1న వేలం వేయడం జరుగుతుందని తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్ మంగళవారం ప్రకటన లో తెలిపారు. వేలంలో పాల్గొని ఇసుకను స్వాధీనం చేసుకోవాలనే ఆసక్తి గల వారు రూ 10000 ధరవత్తు చెల్లించాలని చెప్పారు. వేలంలో ఇసుకను దక్కించుకున్న వ్యక్తులు ధరవత్తు సొమ్ము మినహాయించుకుని మిగితా డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. వేలం అయ్యేవరకు సీజ్ చేసిన ఇసుక వేలం అయ్యేవరకు డంప్ కు కాపాలగా పోలీసుల సహకా రంతో రెవిన్యూ సిబ్బందిని ఉంచడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు.

## న్యూసెన్స్ చేసిన వ్యక్తికి ఒకరోజు శిక్ష

**సూర్య రెంజల్**

త్రాగి అర్ధరాత్రి 100 కు ఫోన్ చేసి న్యూసెన్స్ చేసిన వ్యక్తి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే మద్యం తాగి అర్ధరాత్రి సమయంలో 100 కు ఫోన్ చేసి న్యూసెన్స్ చేసిన నీలా గ్రామానికి చెందిన మహమ్మద్ పై కేసు నమోదు చేయడంతో బోధన్ కోర్టు సెకండ్ జడ్జి శ్రీ శేష తల్ప సాయి ఒక రోజు జైలు శిక్ష ను విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# భూ భారతి రైతుకు ఆయుధం

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య- బాన్సువాడ.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చినటు వంటి భూ భారతి 2025 (ఆర్.ఓ.ఆర్ చట్టం) తెలంగాణ రైతులకు ఆయుధం లాంటిదని దాన్ని సద్వినియోగం చేసుకొని రైతుల భూ సమస్యల పరిష్కారానికి వినియోగించుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీస్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం మద్నూర్ లో భూభారత్ పై అవగాహన సదస్సునిర్వహించారు. సదస్సుకు విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం వల్ల తహసీల్దార్ నుండి ఆర్.డి.వో స్థాయివరకు చాలాభూసమస్యలకు పరిష్కారం దొరికే హక్కులు ఈ చట్టంలో ఉన్నాయని అన్నారు. CCLA వరకు వెళ్లకుండా ఈ చట్టం వల్ల జిల్లా స్థాయిలోనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. దేశంలోనే ఈభూభారతి చట్టంప్రతిష్ఠాత్మకమైంది అని, దేశం లోని ఏ రాష్ట్రంలో కూడా రైతుకు ఇన్ని అవకాశాలు భూసమస్యలకు హక్కులు ఇవ్వలేదన్నారు.



ఆర్. వో. ఆర్ 2025 చట్టం వలన భూభారతి తో రైతు సమస్య పరిష్కారంకు వికేంద్రీకరణ జరగబోతుంది అన్నారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ధరణి చట్టంలో అప్పీల్ వ్యవస్థ లేదని కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని భూ భారతి చట్టంలో అప్పిలు వ్యవస్థ ఉంటుందని , అప్పీల్ వ్యవస్థలో కూడా ఉచితంగా భూ సమస్యల పరిష్కారం కోసం న్యాయ వ్యవస్థ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భూ కమతాల పరిధి అనేది చెప్పడానికి ప్రతీ రైతుకు భూధార్ కార్డును, నెంబర్ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతుందని అన్నారు. గ్రామాలలోకి లైసెన్సుడ్ సర్వేయర్లు, అదేవిధంగా గ్రామ పాలన రెవిన్యూ అధికారులు రాబోతున్నారని దీనివలన భూ రిజిస్ట్రేషన్, వారసత్వ భూ బదలాయిపు వాటికి ప్రతిదానికి భూమి యొక్క చిత్రపటంను డాక్యుమెంట్లో పొందపరచడం జరుగుతుందని భూభారతి చట్టం లో ఆ విధంగా చేర్చడం జరిగిందని తెలిపారు. పట్టా పాస్ పుస్తకంలో తప్పులు జరుగుతే గతంలో మార్చడానికి సరైన విధానం లేదని ప్రస్తుత చట్టం ద్వారా తాసిల్దార్ కార్యాలయం లోనే భూభారత్ చట్టంతో మార్పులకు, చేర్పులకు అవకాశం ఇచ్చారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి DCO రామ్మోహన్ మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, ఎంపిడిఓ రాణి, మండల వ్యవసాయ అధికారి రాజు, PACSఛైర్మెన్ శ్రీనివాస్ పటేల్ , రైతులు, రైతుప్రతినిధులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి గ్రామపంచాయతీ వర్కర్ మృతి

### - చిన్న ఆత్మకూరు గ్రామంలో ఘటన

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని పెద్ద ఆత్మకూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వర్కర్ గా పని చేస్తున్న ఎండి. బాబా ( 35 ) మంగళవారం సాయంత్రం చిన్న ఆత్మకూర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలకు బల్బులు పెడుతుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఎం డీ. బాబా పెద్ద ఆత్మకూర్ గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ గాను, ఎలక్ట్రిక్ వర్కర్ గాను పనిచేస్తున్నాడన్నారు. మంగళవారం సాయంత్రం చిన్న ఆత్మకూర్ గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు బల్బులు పెడుతున్న క్రమంలో ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న ఎస్సై మల్లారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. మృతునికి భార్య సాబేరా బేగం, తొమ్మిది సంవత్సరాల కుమారుడు అశ్వాక్ ఉన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య నిజాంసాగర్**



మండలంలో పైలట్ ప్రాజెక్టుగా ఎన్నికైన సుల్తాన్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో గంగా ధర్ మంగళవారం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి రవి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

## రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం నుండి సమ్మర్ క్యాంప్

**సూర్య రాజంపేట**




రాజంపేట గ్రామంలోని ZP(B)HS పాఠశాలలో 01.05.2025 నుండి 15.05. 2025 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడుతుంది. ఈ శిక్షణా శిబిరంలో విద్యా అభివృద్ధి, క్రీడా సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడనుంది. కావున విద్యార్థులు అందరూ తప్పకుండా పాల్గొనవలసిందిగా కోరడమైనది. క్యాంప్‌కు కోచ్ శివ గౌడ్ బాధ్యత వహించనున్నారు. మరిన్ని వివరాల కోసం 7660868 926 నంబరులో సంప్రదించగలరు అని మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు

## సిద్ధిరామేశ్వర ఆలయ పూజ సామాగ్రి దుకాణ వేలం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడి శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ ఆవరణలో ఉన్న పూజ సామాగ్రి, స్వామివారి ప్రసాదాల దుకాణం కొరకు మంగళవారం వేలంపాట నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన సిద్ధగిరి 5 లక్షల 71 వేల రూపాయలకు వేలంపాట ద్వారా దక్కించుకున్నాడు. ఇట్టి షాపు నిర్వాహణ రెండు సంవత్సరాలు ఉంటుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి పద్మ శ్రీధర్ తెలిపారు.

## స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్

**సూర్య- నవీపేట్**

జమ్ము కాశ్మీర్ పహల్గావ్ ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయి అమరులైనటువంటి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఉగ్ర దాడికి నిరసనగా మంగళవారం మండలంలో గల జన్నేపల్లి గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించారు. ఈ బంద్ లో రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొనడంతో వ్యాపారులు దుకాణ సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేసి పాకిస్తాన్ కు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వీధులలో తిరుగుతూ నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఉపసర్పంచ్ రాజు మాట్లాడుతూ. జమ్ము కాశ్మీర్ పహాల్గావ్ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన 27 మంది అమరులను స్మరిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరేలా గ్రామస్తులందరం కలిసి స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించామని. ఉగ్ర దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుందని. ఈ దాడిని సిగ్గుమాలిన చర్యగా సమాజం చూస్తుందన్నారు. పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ట అని, ప్రశాంతంగా ఉన్న జమ్ము కాశ్మీర్లో పాకిస్తాన్ నిప్పులు పోస్తుందని మండిపడ్డారు. భారత్ ను దెబ్బతీయాలని చూస్తే పాకిస్తాన్ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రమణ రావు, బిజెపి మండల అధ్యక్షులు ద్యాగ సరిన్, వీరేందర్ రావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

### - మున్సిపల్ కమిషనర్

**సూర్య,భీమ్‌గల్**

ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడు తున్న ఇందిరమ్మ ఇండ్లు నిజమైన అర్హులకే ఇవ్వడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ గోపు గంగా ధర్ అన్నారు. పథకంలో ఇంది రమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో నుండి 330 మందిని అర్హులుగా గుర్తించడం జరిగింది. గుర్తించిన వారి వివరాలను జాబితా ప్రకారం క్షేత్ర స్థాయికి వెళ్లి గెజిటెడ్ అధికారులు పరిశీలన జరిపారు. పట్టణంలోని వివిధ వార్డుల వారిగా వెరిఫికేషన్ జరిపారు. వెరిఫికేషన్ ద్వారా అసలైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. మొత్తం 330 మంది జాబితా ను వార్డ్ ల వారిగా గెజిటెడ్ అధికారులు పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన

## పిట్లం ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్

**సూర్య నిజాంసాగర్**

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంగళ వారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆరుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు త్వరగా వస్తున్నాయని వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమ న్నారు కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య సార్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, రామాగౌడ్, గాండ్ల రమేష్, అనీస్, రాము రాథోడ్, లంబాడి కిషన్, బుడిమి శ్రీనివాస్, బ్రహ్మం, చాంద్ పాషా షాదుల్, రమేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడ్డ దొంగ

**సూర్య రాజంపేట**

రాజంపేట పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఎన్ ప్రేమ్ సింగ్, మహమ్మద్ అజీమ్ సోమవా రం విధులు నిర్వహిస్తున్న సమయ ంలో మంగళవారం తెల్లవారు జామున అనుమానాస్పదంగా బైక్ పై వెళ్తున్న ఒక వ్యక్తిని గమనించి అతడిని ఆపి ఆరా తీసి వాహన తనిఖీ చేయగా అతడు చేసినటువంటి దొంగ సొమ్ము. వస్తువులు కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారణ చేయగా బిక్నూర్. కామారెడ్డి పట్టణం లలో చేసినటువంటి దొంగతనాలు గురించి కేసు నమోదు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు పంపినట్లు ఎస్సై పుష్పరాజు తెలిపారు అదేవిధంగా విధులు సక్రమంగా నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండి దొంగతనం చేసిన వ్యక్తిని తనిఖీలలో పట్టుకున్న కానిస్టేబుల్ లను ఎస్ఐ పుష్పరాజ్ అభినందించారు.

### 22 ప్యాకేజీకి నిధులు కేటాయించండి

## సారు లేకుంటే రైతుల బతుకులు ఆగమాగం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో ఎల్లా రెడ్డి కామారెడ్డి నియోజ కవర్గాలకు సాగునీరు అందించే ప్రాణహిత చేవెళ్ల 22వ ప్యాకేజీకి నిధులు కేటాయించాలని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే రైతుల బతుకులు ఆగమాగం అవుతాయి అని హెచ్చరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి నీటిపారుదల రంగంపై సమీక్ష నిర్వహిస్తున్నందున 22వ ప్యాకేజీ పూర్తి చేసి మెట్ట ప్రాంతమైన ఎల్లారెడ్డి కామారెడ్డి నియోజకవర్గం సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. 22 ప్యాకేజ్ లో భాగంగా బొంపల్లి చెరువు పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల బీసీ నాయకుడు కళాలి సాయ గౌడ్ చాకలి లింగం,సంకిలింగం తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన :డిపిఎం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని ఆరేపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా డిపిఎం రమేష్ బాబు సందర్శించా రు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ వడ్లలో తడిపోతు శాతం 15లోపు ఉండాలన్నారు. వడ్లు ఉత్తమ నాణ్యతలో ఉంటే, కమిటీ సభ్యులు వెంటనే వాటిని కంట కాగానే లారీలో లోడు చేసి తరలించాలని సూచిం చారు. రైతుల రిజిస్టర్‌ను సీరియల్ నంబర్ ప్రకారం పక్కాగా నిర్వహించా లని స్పష్టంగా చెప్పారు. వడ్ల కొనుగోలులో పారదర్శకత ఉండాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులుకు తెలిపారు.

## వడదెబ్బ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య,భీమ్‌గల్**

వేసవిలో మున్సిపల్ సిబ్బంది వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ అజయ్ పవర్ సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది కి వైద్యపరీక్షలు నిర్వహించారు. శానిటేషన్ సిబ్బంది పని చేసేది ఎండలో కాబట్టి వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఓఆర్ఎస్ పొడిని నీటిలో కలుపుకుని సేవించాలని సూచించారు. సిబ్బంది కి వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్యం గురించి పలు సూచనలు చేశారు. బీపీ, షుగర్ పరీక్షలు జరిపారు. అవసరం ఉన్న వ్యక్తులకు మందులను అందించారు. జిల్లా కలెక్షర్ ఆదేశాల మేరకు క్యాంపు నిర్వహించి సిబ్బంది తో పాటు అధికారులకు వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.